ఐదేళ్లుగా అందని టార్పాలిన్లు

- ధాన్యంపై కప్పుకోవడానికి పట్టాలు లేక రైతుల అవస్థలు
- అకాల వర్షాలతో తడుస్తున్న ధాన్యం


పసునూర్‌లోని ఐకేపీ కొనుగోలు కేంద్రంలో ధాన్యం రాశులపై కప్పిన పట్టాలు


నాగారంలో..

నాగారం : ఆరుగాలం కష్టించి పండించిన పంట వర్షాలకు తడుస్తుండటంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. వర్షం నుంచి ధాన్యాన్ని కాపాడుకునేందుకు ప్రభుత్వం గతంలో టార్పాలిన్ కవర్లను సబ్సిడీపై రైతులకు అందించేది. కానీ గత ఐదేళ్లుగా టార్పాలిన్ కవర్లు ఇవ్వడంలేదు. దీంతో అకాల వర్షాలకు రైతుల ధాన్యం తడిసి నేలపాలవుతోంది. పైగా ధాన్యానికి మద్దతు ధర లభించక రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. నాగారం మండలంలో ఈ యాసంగిలో 9,500 ఎకరాల్లో వరి పంటను సాగుచేశారు. ప్రస్తుతం రైతులు వరి కోతలు పూర్తి చేసుకొని తమ ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఐకేపీ కేంద్రాల్లో పోశారు. గత పది రోజులుగా కురుస్తున్న వర్షాలకు రైతుల ధాన్యం తడుస్తుండటంతో బెంబేలెత్తుతున్నారు. వర్షాలకు ధాన్యంపై కప్పుకోవడానికి సరిపడ పట్టాలు లేక రైతులు ఇబ్బందులు పడుతున్నారు. అలాగే ఐకేపీల్లో ధాన్యం ఆరబోసుకోవడానికి సైతం పట్టాలు లేవని రైతులు వాపోతున్నారు. చేసేదేమీ లేక రైతులు తమ ధాన్యాన్ని రక్షించుకునేందుకు ప్రైవేటుగా పట్టాలను కిరాయికి తెచ్చుకొని ధాన్యం రాశులపై కప్పుకుంటున్నారు.

జాడ లేని సబ్సిడీ టార్పాలిన్లు..

గతంలో వ్యవసాయశాఖ, ఉద్యాన శాఖల సమన్వయంతో రైతులకు సబ్సిడీపై టార్పాలిన్లు పంపిణీ చేసేవారు. టార్పాలిన్ ధర రూ.2500లు కాగా, దీనిలో 50శాతం సబ్సిడీపై రూ.1250లకు రైతులకు అందించేవారు. 2017–2018 సంవత్సరం వరకే ప్రభుత్వం సబ్సిడీపై టార్పాలిన్లు అందజేసింది. 2019 నుంచి టార్పాలిన్ల పంపిణీని నిలిపి వేసింది. దీంతో రైతులు ప్రైవేటు వ్యక్తుల నుంచి అధిక ధరలకు కిరాయికి పట్టాలు తెచ్చుకొని వినియోగించుకుంటున్నారు. ప్రస్తుతం పట్టాలకు గిరాకీ అధికంగా ఉండటంతో వ్యాపారులు ఇదే అదునుగా భావించి రైతుల నుంచి ఒక్కో పట్టాకు రోజుకు రూ.30 నుంచి రూ.40వరకు వసూలు చేస్తున్నారు. దీంతో రైతులపై ఆర్థిక భారం పడుతుంది.

టార్పాలిన్లు అందించాలి



ప్రభుత్వం చిన్న, సన్నకారు రైతులకు సబ్సిడీపై టార్పాలిన్ కవర్లను అందించాలి. అకాల వర్షాలకు ధాన్యం తడిసి రైతులు నష్టపోతున్నారు. గతంలో టార్పాలిన్ కవర్లు అందించడం వల్ల వర్షాలు వస్తే ధాన్యంపై కప్పి కాపాడుకునేవాళ్లం. గత 5ఏళ్లుగా ప్రభుత్వం సబ్సిడీపై టార్పాలిన్లు అందించడం లేదు. టార్పాలిన్లు బయట వ్యాపారుల వద్ద కొనుగోలు చేయాలంటే అధిక ధరలకు అమ్ముతున్నారు. ప్రభుత్వం స్పందించి సబ్సిడీపై టార్పాలిన్ కవర్లు అందించాలి.

– హేమన్న, రైతు, కాశీతండా

ప్రభుత్వం నుంచి ఆదేశాలు వస్తేనే..



రైతులకు టార్పాలిన్లు పంపిణీ చేయాలని ప్రభుత్వం నుంచి ఆదేశాలు వస్తే రైతులకు అందజేస్తాం. గతంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు రైతులకు 50శాతం సబ్సిడీపై టార్పాలిన్లు అందజేశాం. 2017–18 నుంచి సబ్సిడీపై టార్పాలిన్లు రావడం లేదు. ప్రభుత్వం నుంచి టార్పాలిన్లు మంజూరైతే రైతులకు సరఫరా చేస్తాం.

– పి.గణేష్, ఏఓ, నాగారం

రైతు ఉత్పత్తిదారుల భవనం ప్రారంభం


రైతు ఉత్పత్తిదారుల భవనాన్ని ప్రారంభిస్తున్న వట్టె జానయ్యయాదవ్

సూర్యాపేట రూరల్ : మున్సిపల్ పరిధిలోని 13వ వార్డు గాంధీనగర్‌లో దాన్ ఫౌండేషన్, ఎస్ఎఫ్‌సీ ఆధ్వర్యంలో నిర్మించిన రైతు ఉత్పత్తిదారుల కంపెనీ నూతన భవనాన్ని సోమవారం డీసీఎంఎస్ చైర్మన్ వట్టె జానయ్యయాదవ్ ప్రారంభించారు. ఈ కంపెనీ చిన్న, సన్నకారు రైతుల కోసం ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో 13వ వార్డు కౌన్సిలర్, దాన్ ఫౌండేషన్ చైర్మన్ వట్టే రేణుక, ఎండీ చాంద్‌పాష, ఎస్‌కే.రఫీ, జనార్దన్, శ్రీనివాస్, కిరణ్, డైరెక్టర్లు కాంత, శోభరాణి, దేవకమ్మ, వసంత, తదితరులు పాల్గొన్నారు.

వస్త్రాంతండాలో సమస్యలు పరిష్కరించాలి


తండాలో గిరిజనులను సమస్యలు అడిగి తెలుసుకుంటున్న నాయకులు

దురాజ్‌పల్లి : సూర్యాపేట మున్సిపాలిటీ పరిధిలోని వస్త్రాం తండాలో ప్రజా సమస్యలను పరిష్కరించాలని ప్రజాపంథా జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివకుమార్ డిమాండ్ చేశారు. ప్రజా పోరుయాత్రలో భాగంగా 25వ రోజు సోమవారం తండాలో ప్రజలను కలిసి వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. గత 30 ఏళ్ల నుంచి సువెన్ ఫార్మసీ వల్ల భూకాలుష్యం, నీటి కాలుష్యం, గాలి కాలుష్యంతో భూములు సారవంతం తగ్గాయని, పంటలు కలుషితం అవుతున్నాయని, ప్రజలు అనారోగ్యం పాలవుతున్నారని అన్నారు. ఫార్మసీని సీజ్ చేయకుండా ప్రభుత్వం, అధికారులు కలిసి ప్రజల జీవితాలతో ఆటలాడుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పీఓడబ్ల్యూ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి రేణుక, పీడీఎస్‌యూ జిల్లా కార్యదర్శి ఎర్ర అఖిల్, నాయకులు రేణుక, చంద్రకళ, జయమ్మ, నాగన్న, తదితరులు పాల్గొన్నారు.

భగీరథ నీళ్లు రాక ఇబ్బందులు

అర్వపల్లి : మండల పరిధిలోని కాసర్లపహాడ్ గ్రామానికి వారం రోజులుగా మిషన్ భగీరథ నీళ్ల రాక గ్రామ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికే వేసవితో నీటి సమస్య ఏర్పడి ఇబ్బందులు పడుతుంటే దీనికి తోడు మిషన్ భగీరథ నీళ్లు నిలిచిపోయి గ్రామస్తులు అవస్థలపాలవుతున్నారు. మిషన్ భగీరథ నీటిని వెంటనే పునరుద్ధరించి నీటి సమస్య తీర్చాలని వారు కోరుతున్నారు.

క్లుప్తంగా

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ


ఫణిగిరిలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేస్తున్న కల్లెట్లపల్లి ఉప్పలయ్య

నాగారం : సీఎం సహాయనిధిని సద్వినియోగం చేసుకోవాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కల్లెట్లపల్లి ఉప్పలయ్య అన్నారు. పేరబోయిన గూడెం గ్రామానికి చెందిన పర్పటి శివకుమార్‌కు మంజూరైన రూ.49,000, కడారి మహేశ్వరికి మంజూరైన రూ.22,000ల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను సోమవారం ఫణిగిరి గ్రామంలో బాధితులకు పంపిణీ చేసి మాట్లాడారు. పేదలకు సీఎం సహాయ నిధి అండగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తీగుళ్ల స్వరూప ప్రశాంత్, కంచుగట్ల లింగయ్య, కడారి అవిలయ్య పాల్గొన్నారు.

గ్రీవెన్స్‌డేలో ప్రజా సమస్యలకు పరిష్కారం

మద్దిరాల : ప్రతి సోమవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించే గ్రీవెన్స్‌డేలో ప్రజల సమస్యలు పరిష్కారం అవుతాయని తహసీల్దార్ అమీన్‌సింగ్ అన్నారు. సోమవారం తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్‌డేలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

విద్యుదాఘాతంతో ఎద్దు మృతి


నాగారం : ప్రమాదవశాత్తు విద్యుదాఘాతానికి గురై ఎద్దు మృతి చెందిన సంఘటన ఈటూరులో సోమవారం చోటు చేసుకుంది. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం.. ఈటూరు గ్రామానికి చెందిన రైతు మేడబోయిన చంద్రయ్య రోజు వారిగానే తన పశువులను వ్యవసాయక్షేత్రంలో మేపుకొని సాయంత్రం తిరిగి ఇంటికి తోలుకెళ్తున్నాడు. ఈ క్రమంలో దారిలో ట్రాన్స్‌ఫార్మర్ వద్ద ఎద్దుకు విద్యుత్ తీగలు తగిలాయి. దీంతో విద్యుదాఘాతానికి గురై ఎద్దు అక్కడికక్కడే మృతి చెందింది. ట్రాన్స్‌ఫార్మర్ వద్ద రక్షణ వలయం ఏర్పాటు చేయకపోవడంతోనే తన ఎద్దు మృతి చెందిందని, ఈ ఎద్దు విలువ రూ.70వేల వరకు ఉంటుందని బాధితుడు వాపోయాడు. ప్రభుత్వం ఆర్థికసాయం అందించి ఆదుకోవాలని కోరారు.

బీఆర్ఎస్ కమిటీల ఎన్నిక


బూత్ కమిటీ ఎన్నిక నిర్వహిస్తున్న గుంటకండ్ల ముకుందారెడ్డి

నాగారం : మండల పరిధిలోని నర్సింహుల గూడెం, నాగారంబంగ్లా గ్రామాల్లో బీఆర్ఎస్‌పార్టీ బూత్ కమిటీల ఎన్నికలను ఎన్నికల పరిశీలకులు గుంటకండ్ల ముకుందారెడ్డి, చిల్లర చంద్రమౌళిల ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. నర్సింహులగూడెం బూత్ కన్వీనర్లుగా లింగంపల్లి వేణు, బి.శ్రీనివాస్, నాగారం బంగ్లా బూత్ కన్వీనర్లుగా దోమల బాలమల్లు, గుంటకండ్ల ముకుందారెడ్డిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కుంభం కర్ణాకర్, కన్నెబోయిన మల్లేష్, నాగరాజు, ఉప్పలయ్య, వేణుగోపాల్‌రెడ్డి, శ్రావణ్‌కుమార్, శ్రీకాంత్, యాకూబ్, సోమలింగం, జానీపాష, కోరమల్లు, ప్రశాంత్‌రెడ్డి, కుమారస్వామి, నరేష్ కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలపై కళాజాతా


అవగాహన కల్పిస్తున్న కళాజాతా బృందం

తుంగతుర్తి : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య అన్నారు. సోమవారం బండరామారం గ్రామంలో కంటి వెలుగుపై నిర్వహించిన కళాజాతా కార్యక్రమంలో పాల్గొని ప్రజలకు అవగాహన కల్పించారు. అంధత్వాన్ని నివారించేందుకు ప్రభుత్వం కంటివెలుగు కార్యక్రమం చేపట్టిందన్నారు. అనంతరం కళాబృందం సభ్యులు కంటివెలుగు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు, సీజనల్‌వ్యాధులు, హరితహారం, పరిసరాల పరిశుభ్రత తదితర అంశాలపై తమ ఆట, పాటల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సాంస్కృతిక సారథి జిల్లా టీం లీడర్ మేడిపల్లి వేణు, వెన్నెల నాగరాజు, గద్దం ఉదయ్, పాలకుర్తి శ్రీకాంత్, పల్లెల రాములు, పాక ఉపేందర్, లక్ష్మణ్, మంజుల, నాగలక్ష్మి, శిరీష, గ్రామస్తులు పాల్గొన్నారు.

గీత కార్మికులకు అండగా ఉంటా

కోదాడరూరల్ : కోదాడ, హుజూర్‌నగర్ నియోజకవర్గాల గీత కార్మికులకు అండగా ఉంటానని కౌండిన్య గౌడ సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు, న్యాయవాది కెఎల్ఎన్ ప్రసాద్ అన్నారు. కాపుగల్లుకు చెందిన గీత కార్మికుడు కాసాని పుల్లయ్య ఇటీవల తాటిచెట్టుపై నుంచి కిందపడటంతో అతనికి కాలు విరిగింది. దీంతో అతనికి గీత కార్పొరేషన్ నుంచి రూ.15 వేల చెక్కును మంజూరు చేయించి సోమవారం అందజేశారు. కార్యక్రమంలో కాసాని వీరబాబు, కాసాని ధనమూర్తి, శ్రీనివాసరావు, బాలేబోయిన రాజు, బాబు, సత్యనారాయణ, రాములు తదితరులు ఉన్నారు.

మిల్లర్ల దోపిడీని అరికట్టాలని వినతి


దురాజ్‌పల్లి : కలెక్టర్‌కు వినతిపత్రం అందిస్తున్న టీజేఎస్ నాయకులు


దురాజ్‌పల్లి : కలెక్టర్‌కు వినతిపత్రం అందిస్తున్న అఖిల భారత యువజన సమాఖ్య నాయకులు

దురాజ్‌పల్లి : మిల్లర్లు తరుగు పేరుతో రైతులను నిండా ముంచుతున్నారని, మిల్లర్ల దోపిడీని అరికట్టాలని, నష్టపోయిన రైతులకు న్యాయం చేయాలని తెలంగాణ జన సమితి సూర్యాపేట నియోజకవర్గ ఇన్‌చార్జ్ ధర్మార్జున్ ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం ప్రజావాణిలో కలెక్టర్ ఎస్. వెంకట్రావ్‌కు వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు మాండ్ర మల్లయ్యయాదవ్, యువ జన సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు నారబోయిన కిరణ్, జిల్లా ఉపాధ్యక్షుడు కంబాలపల్లి శ్రీనివాస్, విద్యార్థి విభాగం సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు బొమ్మగాని వినయ్‌గౌడ్, యాకుబ్ రెడ్డి పాల్గొన్నారు.

సువెన్ కంపెనీని తక్షణమే సీజ్ చేయాలని..

దురాజ్‌పల్లి : సువెన్ కంపెనీని తక్షణమే సీజ్ చేయాలని అఖిల భారత యువజన సమాఖ్య నాయకుడు దిండుగల సురేష్ కోరారు. సోమవారం ప్రజావాణిలో కలెక్టర్ ఎస్.వెంకట్రావ్‌కు వినతిపత్రం అందించి మాట్లాడారు. గత 30 సంవత్సరాల క్రితం స్థాపించబడిన సువెన్ కంపెనీ వల్ల చుట్టుపక్కల గ్రామాలైన దురాజ్‌పల్లి, దాసాయిగూడెం, వస్త్రం తండా, రూప్లా తండా, జాటోత్ తండా, రామ్లు తండా వంటి అనేక గ్రామాలు విషతుల్యమై పంటలు పండడం లేదని, ప్రజలు రోగాల బారిన పడుతూ ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. ప్రజాభిప్రాయ సేకరణను తూతూ మంత్రంగా నిర్వహించి మళ్లీ కొత్తగా నిర్మాణానికి అనుమతులు పొందారని అన్నారు. పట్టణానికి ఆనుకొని ఉన్న ఈ ఫ్యాక్టరీలో ఏదైనా ప్రమాదం జరిగితే పెద్ద ఎత్తున ప్రాణ నష్టం జరిగే అవకాశం ఉందని తెలిపారు. కార్యక్రమంలో వాడపల్లి గోపి, రాము, సైదులు, నరేష్ పాల్గొన్నారు.

కంటివెలుగు వైద్యశిబిరాలు ప్రారంభం


తిరుమలగిరి : తాటిపాములలో కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ స్నేహలత


సూర్యాపేట : కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ అన్నపూర్ణ

తిరుమలగిరి : పద్దెనిమిది సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం ఉచితంగా కంటి పరీక్షలు చేయించి, అవసరమైన వారికి కంటి అద్దాలు, మందులు అందిస్తుందని తిరుమలగిరి ఎంపీపీ నెమురుగొమ్ముల స్నేహలత అన్నారు. సోమవారం తాటిపాముల గ్రామంలో 2వ విడత కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అంధత్వ నివారణ చర్యల్లో భాగంగా ఈ వైద్య పరీక్షలు చేయిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎర్ర శోభశ్రీనివాస్, ఎంపీటీసీ సభ్యుడు ఎ.ప్రవీణ్, వైద్యాధికారి మల్లెల వందన, సీహెచ్‌ఓ బిచ్చునాయక్ తదితరులు పాల్గొన్నారు.

సూర్యాపేట రూరల్ : కంటి వెలుగు శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ బీరవోలు రవీందర్‌రెడ్డి, జెడ్పీటీసీ జీడి భిక్షం అన్నారు. సోమవారం రామన్నగూడెం గ్రామంలో కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కత్తుల మల్లయ్య, వైద్యాధికారులు సాగరిక, ఆరోగ్య సిబ్బంది రోజా, ఉపేంద్ర, జానీబేగం, జానమ్మ, అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగుతో పేదల జీవితాల్లో వెలుగులు

సూర్యాపేట : సీఎం కేసీఆర్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెండో విడత కంటి వెలుగు కార్యక్రమం పేదల జీవితాల్లో వెలుగులు నింపుతోందని మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ అన్నారు. సోమవారం పట్టణంలోని 28వ వార్డు నవోదయ స్కూల్‌లో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని ఆమె ప్రారంభించి మాట్లాడారు. అంధత్వ రహిత తెలంగాణ నిర్మాణమే లక్ష్యంగా సీఎం కేసీఆర్ కంటి వెలుగు కార్యక్రమాన్ని చేపట్టారని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రామాంజుల రెడ్డి, వార్డు కౌన్సిలర్ రాపర్తి శ్రీనివాస్ గౌడ్, 17వ వార్డు కౌన్సిలర్ చింతలపాటి భరత్ మహజాన్, టీఎంసీ శ్వేత, కంటి వెలుగు టీం పాల్గొన్నారు.

రాజ్యాంగంపై అవగాహన కల్పించాలి


వినతిపత్రం అందిస్తున్న కమిటీ సభ్యులు

ఆత్మకూర్ (ఎస్) : రాజ్యాంగంపై ప్రజలకు అవగాహన కల్పించాలని ధర్మ సమాజ్ పార్టీ మండల ప్రచార కమిటీ అధ్యక్షుడు నాగరాజు అన్నారు. దేశ పౌరులందరికీ భారత రాజ్యాంగ గ్రంథం ఉచితంగా పంపిణీ చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేస్తూ సోమవారం తహసీల్దార్ పుష్పకు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో సాయిరాం, మురళి కృష్ణ, అశోక్, విఠల్, మనోజ్, సిద్ధు, మహేందర్, నాగదుర్గయ్య పాల్గొన్నారు.

పల్లకీని మోసే బోయిలుగా ఇంకెన్నాళ్లు

అనంతగిరి : బీసీలు ఇంకెన్నాళ్లు పల్లకీని మోసే బోయిలుగా ఉండాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడేపల్లి కృష్ణమాచారి అన్నారు. సోమవారం మండల పరిధిలోని అమీనాబాద్ గ్రామంలో ఏర్పాటు చేసిన బీసీ సంక్షేమ సంఘం జనరల్ బాడీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. దేశంలో 92 శాతం ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలు ఐక్యతను సాధిస్తే కేవలం 8 శాతం ఉన్న వర్గాలు అధికారానికి దూరం అవుతాయన్నారు. అట్టడుగు వర్గాలు అధికారాన్ని చేజిక్కించుకోవాలని, అంబేడ్కర్ కలలను సాకారం చేసేందుకు పోరాటం చేయాలన్నారు. అనంతరం ఆ సంఘం మండల కమిటీ అధ్యక్షుడిగా దొంగరి శ్రీనివాస్‌కు, యువజన విభాగం అధ్యక్షుడిగా అంకతి రమేష్‌కు నియామకపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా కన్వీనర్ ధూళిపాళ ధనుంజయనాయుడు, కోదాడ నియోజకవర్గ అధ్యక్షుడు ఇనుగుర్తి వెంకటరమణాచారి, మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు బచ్చు రాజ్యం, మండవ నాగమణి, నిగిడాల వీరయ్య, యరసాని నాగమణి, లక్ష్మి, వెంకన్న, మంగమ్మ, తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ దైవభక్తిని పెంపొందించుకోవాలి


నూతనకల్ : తాళ్లసింగారంలో భేరీలు కొడుతున్న ఎంపీ బడుగుల, ఎమ్మెల్యే కిశోర్


తుంగతుర్తిలో సోడమ్మ జాతరలో పాల్గొని పూజలు చేస్తున్న ఎంపీ, ఎమ్మెల్యే

తుంగతుర్తి : ప్రతి ఒక్కరూ దైవభక్తిని పెంపొందించుకోవాలని ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్, ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో సోడమ్మ పండుగకు వారు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య, వైస్‌ఎంపీపీ మట్టపల్లి శ్రీశైలం, నాయకులు గుండగాని రాములుగౌడ్, రాములు, లింగయ్య, నాగమల్లు, యాదవ సంఘం నాయకులు పాల్గొన్నారు.

నూతనకల్ : ప్రతి ఒక్కరూ భక్తిభావం పెంపొందించుకోవాలని ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్, ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని తాళ్లసింగారంలో నిర్వహిస్తున్న సోడమ్మ జాతరలో వారు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. యాదవుల సంప్రదాయం ప్రకారం ఇద్దరూ భేరీలు వాయించి యాదవులను ఉత్తేజపర్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ భూరెడ్డి కళావతిసంజీవరెడ్డి, జెడ్పీటీసీ కందాల దామోదర్ రెడ్డి, సర్పంచ్ చూడి లింగారెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మున్నా మల్లయ్య, పన్నాల సైదిరెడ్డి, గుగులోతు శంకర్‌నాయక్, మట్టపల్లి గంగయ్య, బద్దం ప్రశాంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ

తుంగతుర్తి : మండల పరిధిలోని గానుగుబండ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు శీలం శ్రీశైలం ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కిశోర్‌కుమార్ సోమవారం మృతుడి చిత్రపటానికి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు, సర్పంచ్ నల్లు రామచంద్రారెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య, నాయకులు గుండగాని రాములుగౌడ్, పులుసు యాదగిరి పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాల పరిశీలన


తిరుమలగిరిలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలిస్తున్న తహసీల్దార్ రమణారెడ్డి


ఆత్మకూర్ (ఎస్) : కొనుగోలు కేంద్రంలో ధాన్యాన్ని పరిశీలిస్తున్న సంకినేని వెంకటేశ్వరరావు


ఆత్మకూర్ (ఎస్) : రామోజీతండా కొనుగోలు కేంద్రంలో మాట్లాడుతున్న తహసీల్దార్

ఆత్మకూర్ (ఎస్) : ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి 45 రోజులు కావొస్తున్నా ఒక్కో కేంద్రానికి 60, 70 లారీలకు పైగా ధాన్యం నిల్వ ఉందని, ధాన్యం కొనుగోళ్లలో భారీ అక్రమాలు చోటుచేసుకుంటున్నాయని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంకినేని వెంకటేశ్వరరావు ఆరోపించారు. సోమవారం మండల పరిధిలోని రామోజీ తండాలో పీఏసీఎస్ కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించి మాట్లాడారు. రైతు వద్ద కొనుగోలు చేసిన ధాన్యానికి కొనుగోలు పత్రం ఇవ్వకుండా దాగా చేస్తున్నారని ఆయన ఆరోపించారు. జిల్లాలో మార్చి 25న ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాల్సి ఉండగా నెల రోజులు గడిచాక ప్రారంభించి, నాటి నుంచి నేటి వరకు 10% ధాన్యం కూడా కొనుగోలు చేయలేదని ఆరోపించారు. దీని వెనుక అధికారులు, మిల్లర్లు పెద్ద ఎత్తున అక్రమాలు చేస్తున్నారని అన్నారు. ఈ సందర్భంగా కొంతమంది రైతులు తమ ధాన్యం కాంటా వేసిన కూడా ఇప్పటివరకు కొనుగోలు పత్రాలు, ట్రక్ షీట్లు ఇవ్వడం లేదంటూ చెప్పారు. వీరి వెంట పార్టీ మండల అధ్యక్షుడు రాంరెడ్డి, కాపు రవి, కర్నాటి కిషన్, సంద్యాల సైదులు, కర్ణాకర్ రెడ్డి, సారయ్య, మల్సూరు, వీరేంద్ర పాల్గొన్నారు.

రైతులను ఇబ్బందులకు గురి చేయొద్దు

తిరుమలగిరి : రైతులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలకు ఆరబెట్టిన ధాన్యాన్ని తీసుకొచ్చి మద్దతు ధర పొందాలని తిరుమలగిరి తహసీల్దార్ రమణారెడ్డి కోరారు. సోమవారం తిరుమలగిరిలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించి మాట్లాడారు. కొనుగోలు కేంద్రాల్లో లారీల యజమానులకు గాని, ఇతరులకు గాని డబ్బులు ఇవ్వవద్దని సూచించారు. నిర్వాహకులు వెంట వెంటనే ధాన్యం కాంటాలు వేసి మిల్లులకు పంపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ దండు శ్రీనివాస్, ఎంపీడీఓ ఉమేష్‌చారి ఉన్నారు.

ఆత్మకూర్ (ఎస్) : ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో కాంటాలు వేగవంతం చేసి వెంటనే బస్తాలను మిల్లులకు తరలించాలని తహసీల్దార్ పుష్ప అన్నారు. సోమవారం రామోజీతండాలో పీఏసీఎస్ కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించి మాట్లాడారు. కాంటాలు అయిన రైతుల ట్రక్ షీట్లను వెంటనే ఇవ్వాలని అన్నారు. ఆమె వెంట మండల వ్యవసాయాధికారి దివ్య, ఆర్ఐ రమేష్, రైతులు తదితరులు ఉన్నారు.

16న మారోజు వీరన్న వర్ధంతి సభ

తిరుమలగిరి : మే 16న హైదరాబాద్‌లో నిర్వహించే కామ్రేడ్ మారోజు వీరన్న వర్ధంతి సభను విజయవంతం చేయాలని బహుజన కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర నాయకుడు గాజుల శ్రీనివాస్ కోరారు. సోమవారం తిరుమలగిరిలో వర్ధంతి సభ కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎండీ.రఫీ, చిప్పలపల్లి యాదగిరి, నర్సింహ, బాలయ్య, అవిలయ్య, వెంకటమ్మ, భాగ్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

వీరన్న ఆశయ సాధనకు కృషి చేయాలి

తుంగతుర్తి : కులవర్గ జమిలీ పోరాటాల సిద్ధాంతకర్త, ఇండియా మానవతావాది మారోజు వీరన్న ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మారోజు వీరన్న అధ్యాయన వేదిక కన్వీనర్ పత్తేపురం విజయ్‌కుమార్ అన్నారు. సోమవారం కొత్తగూడెం గ్రామంలో మారోజు వీరన్న వర్ధంతి సమీక్ష సమావేశంలో పాల్గొని మాట్లాడారు. మే 16న కొత్తగూడెంలో నిర్వహించే మారోజు వీరన్న వర్ధంతి సభను, గ్రంథాలయ ఏర్పాటుకు శంకుస్థాపనను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్‌ఎంపీపీ మట్టపల్లి శ్రీశైలం, సర్పంచ్ నకిరేకంటి విజయ్, బత్తుల వెంకన్న, బుక్కరాజు తిరుపతి, నారబోయిన వెంకన్న, మెడబోయిన వెంకన్న, సింహాద్రి, ఇరుగు కృష్ణ, శ్రీకాంత్, యాకన్న, విజయ్, దిలీప్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.


తిరుమలగిరి: కరపత్రాలు ఆవిష్కరిస్తున్న నాయకులు


తుంగతుర్తి : సమావేశంలో పాల్గొన్న నాయకులు

కేసీఆర్ కిట్ అందజేత

అర్వపల్లి : గర్భిణులు ప్రభుత్వ ఆస్పత్రుల్లో ప్రసవించి ప్రభుత్వ పథకాలను వినియోగించుకోవాలని మండల వైద్యాధికారి డాక్టర్ చిలుకూరి మణిదీప్ అన్నారు. జాజిరెడ్డిగూడెం మండలం కోడూరుకు చెందిన దేశగాని ఉమామహేశ్వరి సోమవారం ప్రసూతికోసం స్థానిక పీహెచ్‌సీకి రాగా ఆమెకు వైద్య సిబ్బంది సాధారణ ప్రసవం చేశారు. అలాగే ఆమెకు కేసీఆర్ కిట్‌ను అందజేశారు. ఇతర పథకాలను కూడా ఆమెకు వర్తింపజేయనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో స్టాఫ్‌నర్సు రమాదేవి, ఏఎన్ఎం అనంతుల సరస్వతి, ఆశా కార్యకర్త తండు నాగమ్మ, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

విచారణ జరిపించాలి

అర్వపల్లి : జాజిరెడ్డిగూడెం గ్రామపంచాయతీలో జరుగుతున్న అవకతవకలపై వెంటనే విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు పోలెబోయిన కిరణ్ సోమవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ చక్రహరి నర్సింహరాజుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కిరణ్ మాట్లాడారు. గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో నడిపించే వాటర్‌ప్లాంట్ డబ్బులను ఐదేళ్లుగా ఎస్టీఓలో జమచేయడం లేదని, నీటిని విక్రయించిన డబ్బును సొంత ఖర్చుల కోసం వాడుకుంటున్నారని విమర్శించారు. గ్రామ సభలు కూడా సక్రమంగా జరపడం లేదని చెప్పారు. హరితహారం మొక్కలు కూడా కొన్ని ఎండిపోయాయని, నాటని వాటికి కూడా బిల్లులు తీసుకున్నారని ఆరోపించారు. వెంటనే విచారణ జరిపించాలని విజ్ఞప్తి చేశారు.

రూ.50వేల ఆర్థికసాయం


ఆర్థికసాయం అందజేస్తున్న ఏపూరి సోమన్న

తిరుమలగిరి : తిరుమలగిరి మండలం తాటిపాముల గ్రామానికి చెందిన రాములు ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. మృతుడి కుటుంబ సభ్యులకు సోమవారం వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ అధికార ప్రతినిధి ఏపూరి సోమన్న రూ.50వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో చెవిటి వెంకన్న, ఎర్ర మొగిలయ్య, ఎర్ర యాదగిరి, పరమేష్, రాము, అంజయ్య, దయానంద్, కృష్ణ, శ్రీను, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

భూపట్టాలు ఇవ్వాలని వినతి

కోదాడరూరల్ : మండల పరిధిలోని కాపుగల్లులో అనేక సంవత్సరాలుగా ప్రభుత్వ భూమిని సాగు చేసుకుంటున్న పేదలకు పట్టాదారు పాస్ పుస్తకాలు ఇవ్వాలని కోరుతూ సోమవారం కాపుగల్లు గ్రామస్తులు తహసీల్దార్ కార్యాలయంలో ఆర్ఐకి వినతిపత్రం అందజేశారు. సర్వే నంబర్ 101, 133, 292, 332, 420లో గుట్టలు, బీడు భూములను చదును చేసి సేద్యం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నామని వారు తెలిపారు.